https://vijayamdaily.com

# విజయం


పేజీలు : 08

• అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం / మార్చి 30 / 2023

https://vijayamdaily.com



## అయ్యా ముఖ్యమంత్రి సారూ..

# నాపై దయ చూపరాదే..!



## యాదాద్రి మీద ఉన్న శ్రద్ధ రామయ్య మీద లేదా..

2లో..



- ఏడేండ్లుగా సీఎం లేకుండానే బ్రహ్మోత్సవాలు..
- పురాతన సంప్రదాయానికి మంగళం
- మంత్రులే తెస్తున్న ముత్యాల తలంబ్రాలు..
- నెరవేరని సుందర భద్రాద్రి స్వప్నం
- తీవ్ర ఆవేదనలో రామభక్తులు..

(బొగ్గుల శివనాగిరెడ్డి చంద్రుగొండ మార్చి 29 (విజయం న్యూస్):

'రామగిరి' భద్రగిరి అని తెలంగాణ రాష్ట్రానికి మకుటం లాంటిది... స్వయంగా రాముడు నడిన నేలను అప్పటి,ఇప్పటి పాలకులు తీవ్రంగా నిర్లక్ష్యం వహిస్తున్నారు... దక్షిణ భారత అయోధ్య గా అని పిలువబడే ఈ భద్రగిరిని కి సుదీర్ఘ చరిత్ర కలిగినది రామ క్షేత్రం. %శ్రా%శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణ సమేతుడై సంచరించిన పుణ్య నేల. తరతరాలుగా ఇక్కడ సంప్రదాయబద్ధంగా జరిగే శ్రీరామనవమి వేడుక దేశవ్యాప్త కొలమానం. ఆనాటి తానీసా కాలం నుంచి శ్రీ సీతా రాములవారి వేడుకల గౌరవ మర్యాదలకు లోటు లేదు. సమైక్య ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రులు అందరూ... రాములోరి కల్యాణంకు ప్రతిసారి హాజరై తరతరాల సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచేవారు . నవ తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కె.సి.ఆర్ ఒక్కసారే... రాములోరి కళ్యాణంకు హాజరయ్యారు. గత ఆరేళ్లుగా సీఎం కేసీఆర్ భద్రాచలంలో జరిగే స్వామివారి కల్యాణంకు హాజరు కాకపోవడం గమనార్హం. ప్రతి ఏటా మంత్రులు మాత్రమే హాజరై స్వామివారికి

## తెలంగాణకు కేంద్రం

# దగా చేస్తోంది

- విభజన చట్టం హామిపై మళ్ళీ మాట మార్చిన కేంద్రం
- రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయలేమన్న కేంద్ర మంత్రి
- ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సంగతేమిటో తేల్చాల్సిందే
- కంద్రం తీరుపై నామ నాగేశ్వరరావు మండిపాటు
- రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చేంత వరకూ పోరాడుతూనే ఉంటాం
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ



3లో..

**న్యూఢిల్లీ, ఖమ్మంప్రతినిధి, మార్చి 29(విజయం న్యూస్):**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణాను అడ్డంగా మోసం చేసింది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయాన్ని అటకెక్కించి, దగా చేసింది. తెలంగాణాకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వమని కేంద్రం మళ్ళీ బుధవారం స్పష్టం చేయడం పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్రం పునిర్వభజన చట్టాన్ని సైతం తుంగలో తొక్కి చెప్పిన మాటే పదే పదే చెప్పి తొండి మాటలు చెబుతుండడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణాలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనేది కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం చెప్పడం పట్ల నామ నాగేశ్వరరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.



# పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## వీడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి

**ఖమ్మం, మార్చి 29(విజయంన్యూస్):**

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మంత్రి పదో తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య సంచాలకులు శ్రీ దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించి నందుకు అభినందనలు తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు జరుగు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 90 వేల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారని, దాదాపు 2 వేల 600 పైగా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు.

2లో..

# అయ్యా ముఖ్యమంత్రి సారు నాపై దయ చూపరాదే..

**మొదటి పేజీ తరువాయి..**

ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు అందజేస్తున్నారు. తరతరాల సంప్రదాయానికి బ్రేక్ పడటంతో రామ భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదైనా సీఎం కెసిఆర్ భద్రాద్రికి వస్తారా...?లేదా అన్నది ప్రశ్నార్ధకంగానే మిగిలింది. సుందర భద్రాద్రి ప్రగతికి రూ.100 కోట్ల సీఎం ప్రకటన కూడా..కాగితాలకే పరిమితమైంది. భద్రాద్రి రాముడు... తెలంగాణ దేవుడు అని ఉద్యమ సమయంలో..భద్రాద్రిలో పోటెత్తిననినాదాలు స్థానికుల హృదయాల్లో ఇప్పటికీ ఉప్పొంగు తూనే ఉన్నాయి.

## రాముని గడ్డకు రాని సీఎం కేసీఆర్....

భద్రాచలం దివ్య క్షేత్రములో ప్రతి ఏటా శ్రీ సీతారాముల కల్యాణం, శ్రీరామ పట్టాభిషేకం వేడుక కనుల పండువగా జరుగుతుంది. దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు ఈ వేడుకకు హాజరు అవుతారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, మరుసటి రోజు జరిగే శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు రాష్ట్ర గవర్నర్ హాజరు కావటం పరిపాటి. తరతరాలుగా ఈ సాంప్రదాయాన్ని ఆయా ముఖ్యమంత్రులు, గవర్నర్లు పాటిస్తూ వచ్చారు. నవ తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ కూడా 2015 సంవత్సరంలో భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు స్వామివారికి అందజేశారు. ఆ మరుసటి సంవత్సరం నుంచి.... ఎందుకో ఏమో కానీ.... శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరు కాకుండా ఉంటూ వస్తున్నారు. రాష్ట్ర మంత్రులే ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు స్వామివారి కల్యాణం సందర్భంగా అందజేస్తున్నారు. గత రెండేళ్లుగా మాత్రం.... కరోనా నేపథ్యంలో స్వామివారి కల్యాణాన్ని కేవలం అర్చక స్వాములు, కొద్దిమంది విఐపిల ఆధ్వర్యంలోని స్వామివారి కళ్యాణం జరిపారు. గత ఆరేళ్లుగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతారని రామ భక్తులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న ప్పటికీ... అది నిరాశగానే మిగిలింది. ఈ ఏడాదైనా.... శ్రీ సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవానికి సీఎం కేసీఆర్ హాజరవుతారా...? లేదా అని భక్తులు అత్యంత ఆసక్తితో ఎదురు చూస్తున్నారు

## నెరవేరని సుందర భద్రాద్రి స్వప్నం...

తెలంగాణ తొలి సీఎం కెసిఆర్ 2015 లో భద్రాచలంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలకు వచ్చారు. భద్రాచలం హెలిప్యాడ్ వద్ద ఆనాడు సీఎం ప్రెస్ మీట్ ఏర్పాటుచేశారు. భద్రాచలం దివ్య క్షేత్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని... అందుకు రూ 100 కోట్లు బడ్జెట్ లో కేటాయిస్తామని తెలిపారు. పర్ణశాలను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. కొద్దిరోజుల్లోనే తాను భద్రాచలం వచ్చి ఇక్కడ రెండు రోజులు మకాం పెట్టి అన్ని ప్రాంతాలు చూసి యాదాద్రిలా భద్రాద్రిని అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం మాత్రం భద్రాచలం రాకపోగా.... అప్పటికప్పుడు ఆర్కిటిక్ ఆనందసాయి సహకారంతో సుందర భద్రాద్రి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు కూడా.... భద్రాచలం వచ్చి ఈ మాస్టర్ ప్లాన్ కు తుది మెరుగులు దిద్దారు. సుందర భద్రాద్రి డిజైన్ కూడా ప్రెస్ కు రిలీజ్ అయింది. ఒక్కసారిగా ఏమైందో ఏమో కానీ.... ఆ సుందర భద్రాద్రి మాస్టర్ ప్లాన్ అటకెక్కింది. నేటి వరకు దీని గురించి అతి గతి లేదు. రూ.100 కోట్ల కేటాయింపుపై... ప్రతిపక్షాలు అడపాదడపా అడుగుతున్న అప్పటికి... ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. ఇక్కడ స్థల సమస్య నెలకొందని.... అప్పుడప్పుడు గులాబీ ప్రజాప్రతినిధులు చెప్పుకుంటూ వచ్చారు. కంటితుడుపు చర్య లో భాగంగా... ఇటీవల కాలంలో భద్రాచలం పట్టణంలో డివైడర్స్ ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ పెట్టారు. రామాయణం పార్కు ఏర్పాటు కలగానే మిగిలింది. వేద పాఠశాల అభివృద్ధి కూడా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. భద్రాచలం దివ్యక్షేత్రం ప్రగతికి పూను కుంటామని.... తెలంగాణ పలువురు ప్రజా ప్రతినిధులు చెప్పుకుంటున్నప్పటికీ అది ఆచరణకు ఏ మాత్రం నోచుకోవడం లేదు. దీంతో రామ భక్తులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. ఉద్యమకాలంలో భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు.... అంటూ స్థానిక రామభక్తులు గొంతెత్తి నినాదాలు చేశారు.... భద్రగిరిపై ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యంతో రామ భక్తులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కు కనీసం.... ఇప్పటివరకు పాలకమండలి సైతం నెలకొల్పిన పరిస్థితి లేదు. దీంతో అధికారుల పాలనే రాజ్యమేలుతోంది. దేవస్థానం ఆదాయం రోజురోజుకు కుంటుపడుతోంది. సౌకర్యాల లేమితో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు భద్రాచలం పట్టణం తప్ప గ్రామీణ ప్రాంతం ఆంధ్రాలో కి వెళ్లిపోవడంతో... సరిహద్దు సమస్యలు ఏర్పడుతున్నాయి. రాములోరి దేవుని మన్యం మొత్తం మాన్యం అంతా ఆంధ్రలో ఉండగా రామాలయం మాత్రమే తెలంగాణాలో ఉండిపోయింది. భద్రాచలం గ్రామ పంచాయతీకి ఎన్నికలు లేకపోవడంతో ఇక్కడ కూడా అధికారుల పాలనే కొనసాగుతోంది. భద్రాచలం మున్సిపాలిటీ వ్యవహారం అటకెక్కింది. ఒకప్పుడు పెద్ద అసెంబ్లీ నియోజకవర్గంగా ఉన్న భద్రాచలం.... ఇప్పుడు కేవలం ఐదు మండలాలకు పరిమితమైంది. భద్రాచలం డివిజన్ మూడు మండలాలకు పరిమితమైంది. భద్రాచలం పేరు మీదుగా ఉన్న పార్లమెంట్ హోదా కూడా పోయింది. భద్రాచలం మండల పరిషత్ హోదా కూడా కోల్పోవడంతో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు కూడా నోచుకోకుండా పోయింది. ఇన్ని సమస్యలతో రాముడు నడయాడిన పుణ్య భూమి భద్రగిరి విలవిలలాడుతోంది. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న పుణ్యధామం భద్రగిరిని.... ఇకనైనా అన్ని హంగులతో తీర్చిదిద్దాలని భక్తజనులు కోరుతున్నారు.

# పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి..**

10వ తరగతి పరీక్షలో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6 పేపర్లుగా కుదించామని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తప్పనిసరిగా ఏఎన్ఎం అందుబాటులో ఉండాలని మంత్రి పేర్కొన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. వేసవి కాలంలో పరీక్షలు నిర్వహిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. విద్యార్థులకు హాల్ టికెట్ లను వెబ్ సైట్ %ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖుఋ.స్త్రశీఱ.ఱఅ% లో ఉంచామని, విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్ లో త్రాగునీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని మంత్రి అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలు లేదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు అధికంగా మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందని విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహకం, మోటివేషన్ అందించాలని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ, పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గతంలో ఉన్న 11 పరీక్షలను ప్రస్తుతం 6 పరీక్షలకు కుదించామని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9.30 నుంచి 12.30 జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ పరీక్షలు 9.30 నుంచి 12.50 వరకు జరుగుతుందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 16,873 మంది 10వ తరగతి విద్యార్థులు, 443 మంది ప్రయివేటు విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 103 కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు అప్పగించామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, ఎస్సి ఏసీపీ ప్రసన్న కుమార్, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, పోస్టల్, విద్యుత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించిన రీతిలో మనం కూడా శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, శ్రీరాముని అనుగ్రహముతో అన్నిరంగాల్లో పురోగాభివృద్ధిని సాదించాలని.. ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో మండుటెండల్లో కూడా చెరువులు, చెక్ డ్యామ్‌లు మత్తళ్ళు దుంకుతున్నాయని, శ్రీ రామరాజ్యంలా నేడు తెలంగాణ రాష్ట్రం ఉందని, రైతులు ఆనందంతో పాడి పంటలతో రెండు పంటలు పండించి సంతోషంగా ఉన్నారు అనే సంతృప్తి ఉందని ఆకాంక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పుష్కలంగా ఎన్ఎస్పి జలాల సరఫరాతో బీడులుగా ఉన్న భూములు నేడు వేల ఎకరాలు సాగులోకి వచ్చాయని, సీతరామ ప్రోజెక్ట్ పూర్తి అయిన తరువాత లక్షల ఎకరాలకు నిర్విరామంగా సాగునీటిని అంది ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా మారి శ్రీ రామరాజ్యాన్ని తలపిస్తుందన్నరు. ముఖ్యమంత్రి కేసీఅర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని వర్గాల్లో అనందాలు, సంతోషాలు విరజిల్లుతున్నాయని, ఇదే ఒరవడి కొనసాగాలని భగవంతున్ని ప్రార్థింస్తున్నా అని అన్నారు. ప్రతి గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకను వైభవోపేతంగా జరుపుకోవాలని, ప్రజలందరు ఆనందోత్సాహాల మధ్య సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# తెలంగాణకు కేంద్రం దగా చేస్తోంది

**మొదటి పేజీ తరువాయి..**

బుధవారం ఎంపీ నామ ఈ విషయమై లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా, కేంద్రం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది. తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదన లేదని కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఖరా ఖండిగా తేల్చి చెప్పడం ఏమిటని నామ ప్రశ్నించారు. కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానంలో విభజన హామి ప్రస్తావనే లేదన్నారు. ఈ విషయమై పదే పదే పార్లమెంట్లో కేంద్రాన్ని ఎన్నిసార్లు నిలదీసినా నిసిగ్గుగా చెప్పిన సమాధానమే మళ్ళీ మళ్లీ చెబుతూ వస్తున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కేంద్రంపై పలు రకాలుగా ఒత్తిడి తీసుకొచ్చారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం – 2014 అనుసరించి, తెలంగాణాకు కేంద్ర ప్రభుత్వం ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చి,నేడు మాట మార్చడం పట్ల నామ తీవ్ర స్థాయిలో ఆక్షేపించారు. కేంద్రం తెలంగాణ పట్ల మొండి వైఖరితో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని, అందుభాగంగానే రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి తిలోదకాలు ఇచ్చి, పునర్విభజన చట్టానికి తూట్లు పొడుస్తుందని అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్రం స్పష్టమైన హామి ఇచ్చిందని, అయితే అప్పటి నుంచి ఇప్పటికీ కేంద్రంలో ఎటువంటి కదలిక, చలనం లేదని తెలిపారు.తాజాగా మళ్ళీ లోక్ సభలో ఈ అంశాన్ని ప్రస్తావించగా గతంలో చెప్పిన సమాధానమే మళ్లీ చెప్పారని తెలిపారు. కేంద్రం కక్షసాధింపులో భాగంగానే విభజన చట్టంలో పేర్కొన్న చాలా హామిలకు తిలోదకాలు ఇస్తూ వస్తుందన్నారు. ఖాజీపేట రైల్వే ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెరీదా ఇలా అనేక హామీలను విస్మరించిందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఐటీఐఆర్ ప్రాజెక్టును కూడా కేంద్రం రద్దు చేసిందన్నారు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిరాకరించడంతో ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తున్న వేలాది మంది నిరుద్యోగ యువత పొట్ట కొట్టేలా కేంద్రం వ్యవహరిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తున్న కేంద్రం తెలంగాణ విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తెలంగాణ పట్ల పక్షపాతం చూపిస్తుందని ధ్వజమెత్తారు. కేంద్రం కుట్రపూరిత విధానాలను తెలంగాణ ప్రజలు తప్పకుండా తిప్పికొడతారని అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేంత వరకు కేంద్రంపై అవిశ్రాంతంగా పోరాడుతూనే ఉంటామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# భద్రాద్రికి చేరుకున్న మంత్రి ఇంద్రకిరణ్ రెడ్డి దంపతులు

**రామయ్య సన్నిధికి వేలాధిగా తరలివచ్చిన భక్త జనం**

**రూ.1.04 లక్షలతో మంచినీటి పథకాన్న ప్రారంభించిన దేవదాయశాఖ మంత్రి ఇంద్రకిరణ్ రెడ్డి**



**(భద్రాచలం-విజయంన్యూస్)**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఇంద్రకిరణ్ రెడ్డి బుధవారం భద్రాచలంకు సతిసమేతంగా చేరుకున్నారు. మంత్రి దంతపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంబంతో ఘనంగా సన్మానించారు. అనంతరం భద్రాద్రి రామయ్య సన్నిధికి వేలాదిగా కదిలి వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారు 1 కోటి 4 లక్షలతో 6 చోట్ల ఏర్పాటుచేసిన మంచినీటి పథకాన్ని సౌమిత్రి సదనం వద్ద ఏర్పాటు చేసిన జల ప్రసాదాన్ని మంత్రి ఇంద్ర కిరణ్ రెడ్డి ప్రారంభించారు. రోజుకు 18 వేల మంది వరకు త్రాగునీరు అందించే ఈ ఆర్వో ప్లాంట్లలనుఆలయంలోని ప్రసాదాల కౌంటర్ పక్కన, పైన క్యూలైన్ వద్ద, కాటేజీల వద్ద, అన్నదాన సత్రం వద్ద, సౌమిత్రి సదనం వద్ద, పర్ణశాలలో మొత్తం 6 చోట్ల ఏర్పాటు చేశారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆరు కోట్ల 34 లక్షలతో యాదద్రి. భద్రాద్రి రామయ్య సన్నిధికి వేలాదిగా కదిలి వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారు 1 కోటి 4 లక్షలతో 6 చోట్ల ఏర్పాటుచేసిన మంచినీటి పథకాన్ని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రారంభించారు. అన్నదాన సత్రం వద్ద ఏర్పాటు చేసిన జల ప్రసాదాన్ని ఈవో రమాదేవి ప్రారంభించారు. రోజుకు 18 వేల మంది వరకు త్రాగునీరు అందించే ఈ ఆర్వో ప్లాంట్లలనుఆలయంలోని ప్రసాదాల కౌంటర్ పక్కన, పైన క్యూలైన్ వద్ద, కాటేజీల వద్ద, అన్నదాన సత్రం వద్ద, సౌమిత్రి సదనం వద్ధ, పర్ణశాలలో మొత్తం 6 చోట్ల ఏర్పాటు చేశారు. దుగా ఆర్వో మంచినీటి పథకం వద్ద జిల్లా కలెక్టర్ అనుదీప్ ఎస్పి వినీత్ ఆలయ ఓ రమాదేవిలు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం మంచినీటిని జిల్లా కలెక్టర్ అను దీప్, ఎస్పి వినీత్ త్రాగి భక్తులకు అందించారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆరు కోట్ల 34 లక్షలతో యాదద్రి, వేముల వాడ, భద్రాచలం, బాసర, కొండగట్టు, చెరువుగట్టు ఆరు దేవాలయాల్లో దివిస్ లెబొరీటరీస్ కంపెనీ ఈ ఆర్వో మంచినీటి పథకాన్ని ప్రారంభించింది.



# వేడుకగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం

**- హాజరైన ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ, మువ్వా, అట్లూరి**

**- అబ్బురపరిచిన విద్యార్థుల నృత్యాలు**




**ఖమ్మం, మార్చి 29(విజయం న్యూస్)**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ స్కూల్ 11వ వార్షికోత్సవం స్థానిక సప్తపది ఫంక్షన్ హాల్ లో బుధవారం ఆనందోత్సవాలతో జరిగింది. విద్యార్థులు సంప్రదాయ నృత్యంతో అతిధులకు, తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. తొలుత అతిధులు ఎమ్మెల్సీ తాతా మధు, నగర మేయర్ పూనకొల్లు నీరజ, పాఠశాల కరస్పాండెంట్



చింతనిప్పు కృష్ణ చైతన్య, ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్ ప్రశాంతి, పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య లు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య పాఠశాల ప్రగతి నివేదికను అందించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ గత 11 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహంతో జిల్లాలోనే ఒక ప్రత్యేక విద్యాసంస్థగా ఎదిగిందన్నారు. విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతికం, సైన్స్ ఎక్స్పో, సృజనాత్మక అంశాలు, పర్వదినాల నిర్వహణ , ఫీల్డ్ ట్రిప్స్ నిర్వహణ, స్కూల్ డే లు, సామాజిక సేవా కార్యక్రమాలు, హరితహారం తదితర విభాగాలలో విద్యార్థులను ఎదిగేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ స్మార్ట్ కిడ్జ్ లో విద్యార్థులను ప్రత్యేక శైలితో తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. నగర మేయర్ పూనకొల్లు నీరజ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని , బాల్యంలో నేర్చుకున్న విద్యా పునాదులతోనే రేపటి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. అందుకే చిన్నారులు చదువుల పట్ల శ్రద్ధగా ఉండి ఎదగాలన్నారు. ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యం పనితీరు అభినందనీయమన్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు ప్రముఖ స్థానం ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రోత్సహించాలన్నారు. సమాజంలో జరుగుతున్న విషయాలను తమ పిల్లలకు తెలియజేస్తూ వారిని సమాజంలో ఉన్నతంగా నిలిపేందుకు



కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య విషయంలో, ఆహార పదార్థాల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సభలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. సభానంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ, జానపద, గిరిజన, పాశ్చాత్య నృత్యాలు అందరిని ఉర్రూతలూగించాయి.





**ఖాళీల వివరాలు :**

ఖమ్మం: స్టాఫ్ రిఫోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.

పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.

మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,

వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

**విలేకర్లు కావలెను**

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

**సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436**

# మారుతున్న తరం-చెడుతున్న యువతరం

## లోడిగ. వెంకన్నయాదవ్. సామాజిక వెత్త

(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

నేటి యువత విద్య ,ఆర్థిక రంగంలో ముందుకు కదులుతోంది అని అనిపిస్తుంది. కాని అది బాధ్యత గా జీవిత లక్ష్యం దిశగా అడుగులు పడటంలేదని యువతగమనించాలి.. యువత అత్యధిక సంఖ్యలో దారితెన్నులు లేక గమ్యం ఏమిటో తెలియకపెడదారులు పడుతున్నారు అన్నది నిజం. దానికి కారణాలు అనేకమైనప్పటికి దారితప్పే యువతను సత్మార్గంలో నడిపించే భాద్యత ఎవరిది అనేది ఇప్పుడు ప్రదాన అంశం. కుటుంబం పట్లా , సమాజం పట్లా , ఏమాత్రం శ్రద్ధా ఆసక్తి చూపని యువత ఎక్కువగా తయారు అవుతున్నారు.జీవితం పై , సామాజంపై తన బాధ్యత ఏమిటో తెలుకొనే స్థితిలో నేటి యువత లేదని చెప్పవచ్చు. విద్య ,ఉద్యోగ ఏర్పాటు లో ఉమ్మడి కుటుంబం నకు దూరంగా ఉండి పండుగ కు ఇంటికి వచ్చిన యువకులు కుటుంబ భాద్యత గురించి విపులంగా మాట్లాడే తీరిక లేకుండా పోతుంది. ఇంటికి వచ్చిన సమయం అంతా సెల్ ఫోన్ లోనే సరిపోతుంది. ఆలోచించే తీరిక నేటి యువతకులేదు. ఎలక్షన్ వచ్చినప్పుడు ఎన్నికల రోజు సెలవు దినంగా అనుకొంటున్నారు గాని భాద్యతగా వెళ్ళి మనకు నచ్చిన వ్యక్తి కి ఓటేసి సమాజ ఉద్దరణకు నిజమైన ప్రజాప్రతినిధులను ఎన్నుకొనటంలో కీలక పాత్ర పోషించలేక పోతున్నారు. ఊరినుండి రావడానికి చార్జీల కు డబ్బులు ఇచ్చారాని ఆరా తీస్తున్నారుగాని ,మన బతుకులు మారడానికి భౌషత్ కార్యాచరణ పై దృష్టి సారించడం లేదు. ఏదో తిన్నామా , పడుకున్నామా , లేచామా అన్నట్టుగా నేటి యువత నడత ,నడక కనపడుతుంది. జీవిత జీవన గమనంలో మన దారెటు అని ఆలోచించే యువత అతి తక్కువమంది.తమ గురించి ఆలోచించే తీరిక లేదు నేటి యువతకు చెప్పవచ్చు. తినటానికి ఆహరం, వేసుకోటానికి బట్టలు చౌకగా సెల్ డేటా లభిస్తున్నాయి.చిన్న కుటుంబం లో కూడ ప్రతీఒక్కరికి తిరగడానికి బండి సరదా కబుర్లలో శికారులు కొట్టడానికి స్నేహితులు వెరసి తన గురించి తాను ఆలోచింటేతీరిక లేని జీవితాలు నేటి యువతరంతీరు. అందరూ అలా ఉన్నారు అని అనలేము కాని ఎక్కువశాతం ఇదే ద్వారణికనపరుస్తున్నారు అన్నది నిజం. కుటుంబ వ్యవస్థ తో పాటు సామాజిక భాద్యతగా ప్రవర్తించినప్పు తాను జీవితంలో విజేతగా నిలబడగలడుఅని దారిచూపెవాడు యువతకు లేరు. ఉమ్మడి కుటుంబం నుండి ఆహరం కొరకే జీవించినప్పుడు ఏ తంటా లేదు. కుటుంబం అంతా బాధ్యత గా పనిచేశారు. దానిలో మంచి చెడు ఒకరికొరకు చెప్పగలిగారు.చెపితే అర్థం చేసుకొన్నారు.



కాని ఈనాడు చెపితే వినే ఓపిక అంత తీరిక నేటి యువతకు లేదు. ఆహారం వెసులుబాటు కలిగాక ఆర్థిక వెతుకులాటపై మొత్తం కుటుంబ వ్యవస్థ పరుగులు పెట్టేసరికి కుటుంబ వ్యవస్థ ఎవరు ఎటు పయనిస్తున్నారు అని తెలుసుకొనే పరిస్థితి లేకుండా పోయింది. తద్వారా సమాజం పై, కుటుంబముపై యువత ఎంతటి ప్రభావం చూపుతోంది అనేది చేతులు కాలాక ఆకులుపట్టుకొన్న సామెతగా యువత ప్రవర్తన స్పష్టంగా కనపడుతుంది. తాను విద్యను అభ్యసించడంలో , ఉద్యోగ అన్వేషణ లో , వృత్తి రీత్యా స్థిరపడటంలో లేదా వ్యాపారం లో స్థిరపడటానికి గాని చివరకు తాను నూరేళ్ళ జీవితానికి భాగస్వామి ని ఎంపిక చేసుకోవటం లో కూడ తప్పుడు నిర్ణయాలు, వేగవంతమైన ఆలోచనలు, వికారపు ఆలోచనలతో కుటుంబ పెద్దల ప్రమేయం లేకుండా జరిగిపోతున్నాయి. సగం జీవితం సంకనాకేవరు తెలుసుకొనే స్థితి ఈ నాటి యువతకులేదు. ఒక నిర్ణయం తీసుకొన్నాక ఇది తప్పు అని చెప్పిన జీవితంలో ఒక అడుగు వెనకకు వెయ్యలేక పోతున్నారు.ఈద్వారణి ఈనాటి యువతలో ఎక్కువమంది లో కనపడుతుంది. దీనంతటికి కారణం రేపనేటి బాదలేక పోవడం ,నేను కష్టపడ్డంతగా నాకొడుకు పడొద్దని తల్లిదండ్రులు భావించడం ,బాద అనేది తెలియకుండా సర్కస్ లో జంతువుల ను పెంచినట్లు అల్లారుముద్దుగా పిల్లలను పెంచడం వల్ల, కుటుంబ వ్యవస్థ కు దూరంగా పిల్లలు పెరగడం ప్రదాన కారణం అని చెప్పవచ్చు. ఆకారణంగా కుటుంబ బాధ్యత, సమాజం పట్ల అవగాహన నేటి యువతలో కొరపడుతుంది. తద్వారా ఈజీగా మనిసంపాదించవచ్చు అనే ఆలోచనలు కుటుంబ పెద్దలు తమ వెంట ఉండకపోవటం వలన కలుగుతుంది. ఇది తప్పు అని



చెప్పేవారు తన కుటుంబ సభ్యులు తన చుట్టూ లేక పోవడం ఇందులో ప్రదాన అంశం. ఆన్ లైన్ చదువులు వాట్ సప్ క్లాసులు , జీవిత పరిపక్వతకూ అవసరమైన విద్య బోదించక పోవడం, కూడ విద్యర్ది దశలో నే భాద్యత లోపించడం ప్రదాన కారణం. పాస్ మార్కుల కొరకు ,డిగ్రీ సర్టిఫికెట్ లకొరకే చదవడం వలన సమాజ చైతన్యం తో పాటు కుటుంబ వ్యవస్థ యొక్క భాద్యత నేర్పే విద్యవిదానం నేడు లేకపోవడం యువత దారితప్పడం మూలకారణం. ఈజీమని కొరకు మార్కెటింగ్ వ్యస్థలో వెబ్ గేమ్స్, గోల్డ్ కాయిన్ ,మనీ సర్క్ లేషన్ ,లు మోసపూరిత మైన వ్యాపారాలకు యువత ఆకర్షితులు అవుతుంటే వాటిని అరికట్టేందుకు ప్రభుత్వ చర్యలు నామమాత్రంగా ఉంటున్నాయి.పోలీసులు వాటిని అరికట్టేలోపే సైబర్ నేరగాళ్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి యువత జీవితాలతో ఆటలాడు కొంటున్నారు.నేటి యువతరం రేపటి భావితరం.నేటి యువత సత్మార్గంలో ఉంటే భౌషత్ తరం బాగుంటుంది. ఈ వ్యవస్థ పెడదారి పట్టకుండా విద్యావెవస్థ సములమార్పుజరగాలి.తల్లిదండ్రులు పిల్లలు ఏమిచేస్తున్నారో నిత్యం వారిపై అన్వేషణ ఉండాలి. వారి కష్టం వారికి తెలిసేలా పెంపకం జరగాలి.ప్రభుత్వం కూడ ఎక్కువ దృష్టి యువతమీదనే పెట్టాలి.ప్రతియువకుడు తనకాళ్ళమీద తాను స్వయంసమృద్దితో బ్రతికేలా ప్రభుత్వాలు పథకరచన చేయాలి.యువత పెడదారులు పట్టకొండ ఖటినతరమైన చట్టాలు తేవాలి పోలీసు యంత్రాంగం యువతపై ఎక్కవ దృష్టి సారించాలి. కన్నతండ్రులు వారు పిల్లలపై కన్న కలలు నిజం చేయటానికి యువత భౌశత్ కొరకు దృష్టి పెట్టాలని ఆశిద్దాం.



# వైఎస్ఆర్టీపీ యువజన విభాగం అధ్యక్షుడిగా కిషర్ నాయక్

(కూసుమంచి-విజయంన్యూస్)



వైఎస్ఆర్ టీపి పార్టీ ఆఫీసులో షర్మిలమ్మ ఆదేశాల ప్రకారం లక్కీనేని సుధీర్ బాబు అధ్యక్షతన నాలుగు మండలాల అధ్యక్షుల అనుమతితో పాలేరు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడిగా ఎర్రగడ్డ తండా గ్రామానికి చెందిన భానోత్ కిషోర్ నాయక్ ను నియమించడం జరిగింది. కిషోర్ నాయక్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం శయాశక్తిగా కృషి చేస్తానని పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తానని అందర్నీ కలుపుకొని ముందుకు పోతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు లక్కినేని సుధీర్ బాబు జిల్లా కార్యదర్శి బాలాజీ రావు ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంబాబు నాయక్ కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వైవిడి రెడ్డి. ప్రధాన కార్యదర్శి ఉపెందర్ నాయక్ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు వాలూరి సత్యనారాయణ నేలకొండపల్లి మండల అధ్యక్షులు రూపుల నాయక్ గారు ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు వెంకయ్య గారు జిల్లా యూత్ అధ్యక్షులు రాఘవ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు ప్రసాద్. బొడపట్ల నరేష్ గౌడ్ మండల పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు సీతారాములు. తుపాకుల వెంకన్న. చందు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే విజయవంతం...

**- కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్**

**- ఘనంగా కూసుమంచి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు**

(కూసుమంచి -విజయం న్యూస్)

విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం సాధించవచ్చని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చవచ్చునని కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీను నాయక్ అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. సీనియర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి, జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఉన్నత చదువు ద్వారానే జీవితంలో రాణిస్తారన్నారు. అందుకు బాగా కష్టపడి ఇష్టంగా చదవాలన్నారు. తల్లిదండ్రులకు, పాఠ శాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఎంఈవో రామాచారి మాట్లాడుతూ.. పదో తరగతిలో నూటికి నూరుశాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవ్వాలని అన్నారు. విద్యార్థులు చేసిన పాటలు, నృత్యాలు, డ్యాన్సులతో పాఠశాలలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్



పర్సన్ ఎస్కే మైమునా, సర్పంచ్ చెన్నా మోహన్ , ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఎస్ఎంసీ సభ్యులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## సుబ్లేడు ఉన్నత పాఠశాలలో

# ఘనంగా వీడ్కోలు సమావేశం



తిరుమలాయపాలెం మార్చి 29 (విజయం న్యూస్)


తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశం ఘనంగా నిర్వహించుకున్నారు సమావేశమునకు ముందుగా సరస్వతి పూజను నిర్వహించి అనంతరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు శైలజ సైబర్ క్రైమ్ కార్యక్రమం గురించి వివరిస్తూ జిల్లాలోని పాఠశాలలో నలుగురు విద్యార్థులను ఎంపిక చేసి వారికి (సిఐపి) ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారని ఈ నలుగురు విద్యార్థులతో పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులు అందరికీ అవగాహన కల్పిస్తూ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరికి తెలియజేసేలా ప్రచారం చేయాలని క్రైమ్ మోసాలు పెరిగిపోయాయని సైబర్ క్రైమ్ మోసాలను అరికట్టే అందుకు యువత ముందుకు రావాలని సూచించారు సైబర్ నేరాల పట్ల కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు పదవ తరగతి



విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు ఇంతకాలం ఉన్నత పాఠశాలలో చదువుకున్నందుకుగాను మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు ఈరోజు నుండి పాఠశాలకు రాకుండా ఉండాలంటే ఎంతో బాధగా ఉంటుందని ఆవేదనను వెలగొచ్చారు తొమ్మిదో తరగతి విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థులు ఒకరికొకరు బహుమతులను ప్రధానం చేసుకొని ఆనందాలను పంచుకున్నారు అనంతరం సుబ్లేడు పాఠశాలకు ప్రతి సంవత్సరము 10వ తరగతి విద్యార్థులకు రామ సహాయం నరేష్ రెడ్డి పరీక్ష ప్యాడ్ లను గ్రామ సర్పంచ్ పోలెపొంగు సంజీవయ్య ద్వారా అందించారు ఈ సందర్భంగా చామకూరి పార్థసారథి, ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పత్రికా రిపోర్టర్ పోలేపొంగు వెంకన్న, మాజీ సర్పంచ్ భూక్యా వీరన్న, మాజీ ఎస్ఎంసి చైర్మన్ భువనగిరి రమేష్, గ్రామ పెద్దలు కీసర సంకీర్తన రెడ్డి అందరూ విద్యార్థుల పట్ల మాట్లాడి పరీక్షలు వ్రాయుటకు సూచనలిస్తూ (ఆల్ ద బెస్ట్) అభినందనలు తెలియజేశారు పరీక్షల నిర్వహణలో ఎవరు భయపడవద్దని బాగా చదువుకొని ధైర్యంగా పరీక్షలను వ్రాయాలని కోరినారు ఈ కార్యక్రమంలో పాఠశాల



విద్యార్థిని విద్యార్థులు, స్నేహితులు, తల్లిదండ్రులు పెద్దలు గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ఏన్కూరు, మార్చి 29 (విజయం న్యూస్)

ఏన్కూరు మండల పరిధిలోని హిమాంనగర్ గ్రామానికి చెందిన లాకావత్ రవి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ బుధవారం హిమాన్ నగర్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతిడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బాణోత్ సురేష్ నాయక్, సర్పంచ్ భుక్యా శివ నాయక్, రైతు సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, మాజీ మార్కెట్ చైర్మన్ భుక్యా లాలు నాయక్, సర్పంచులు భుక్యా కాంతి , గుగులోత్ ప్రసాద్, నాయకులు భుక్యా రామా, రాచబంటి వీరభద్రం, కడియాల సుధాకర్, షేక్ బాజీ, ముస్లిం షేక్ చాంద్ పాషా,నాయకులు భుక్యా వినోద్ కుమార్, గుగులోత్ ఈశ్వర్ నాయక్, సీతారాములు, వినోద్, గ్రామ పెద్దలు లాకావత్ నాగేశ్వరరావు, వెనిగండ్ల శ్రీహరి రావు, బాణోత్ పంతులు, రాంబాబు, హరి, రాంజీ, దేవసహాయం, రవి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు వితరణ



కామేపల్లి మార్చి29( విజయం న్యూస్)

పదో తరగతి పరీక్షలకు పదో తరగతి పరీక్షల రాయబోవు విద్యార్థులకు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు జాలె శ్రీను యాదవ్ పదో తరగతి పరీక్షలకు పదో తరగతి పరీక్షల రాయబోవు విద్యార్థులకు పేద విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు బుధవారం వితరణచేశారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుడు బత్తిని శ్రీనివాస్, ఇమ్మడి గోపాలకృష్ణలను శాలువాతో ఘనంగా సత్కరించారు.



## అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారాన్ని వినియోగించుకోండి

కామేపల్లి మార్చి29( విజయం న్యూస్)

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్‌లో భాగంగా బుధవారం నెమలిపురి గ్రామపంచాయతీలో చిరుధాన్యాలు గురించి ఎస్‌హెచ్‌జి సభ్యులకు,గర్భిణీలకు, బాలింతలకు తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్, మురళి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటమ్మ ప్రసంగిస్తూ ప్రతిరోజు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు తప్పనిసరిగా ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, పెరటి తోటల పెంపకం గురించి తెలిపారు. పిల్లల పోషకాహార లోపం గురించి తల్లులకు వివరించడం జరిగింది. పిల్లలకి ఇచ్చే సూపర్వైజర్ ఫీడింగ్‌ని ప్రతిరోజు అంగన్వాడి కేంద్రం కొచ్చి తినిపించాలని తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు అంగన్వాడీ టీచర్స్ పద్మ, సరస్వతి ,కళావతి ,కవిత హెల్పర్స్, తల్లులు విద్యార్థులు పాల్గొన్నారు.



## తిమ్మారావుపేటలో పోషణ పక్షోత్సవాలు

ఏన్కూర్, మార్చి 29 (విజయం న్యూస్)

మండల పరిధిలోని తిమ్మారావుపేట లో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో బుధవారం పోషణ పక్షోత్సవాలు జరిగాయి. ఉన్నత పాఠశాలలోని పిల్లలకు చిరుధాన్యాల గురించి వివరించారు. రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత ఉన్న పిల్లలకు ఐరన్ టాబ్లెట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రేఖ భాయి, హెచ్ఎం వి శర్మ, హెచ్.వి రత్న కళ, ఏఎన్ఎం లు అరుణ, లలిత, ఉపాధ్యాయులు వరలక్ష్మి, స్వర్ణకుమారి, ఉమామహేశ్వరి, పద్మ, విజయతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేశం ఆవిర్భావ దినోత్సవం

ఏన్కూరు మార్చి 29 (విజయం న్యూస్)

మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ప్రధాన సెంటర్లో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కోపల శ్యామల ఆర్ఎం రామయ్య వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం హత్య రాజకీయాలు మానుకోవాలి

## భాజపా తల్లాడ మండల అధ్యక్షులు రామారావు

**తల్లాడ మార్చి29 (విజయం న్యూస్)**

రాత్రి బోనకల్లు పర్యటన సందర్భంగా వెళ్లినటువంటి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పై నయీమ్ గ్యాంగ్ పేరుతో దాడికి పాల్పడి హత్యా ప్రయత్నాన్ని తీవ్రంగా భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఖండిస్తుంది,ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛని హరించేటటువంటి హక్కు ఎవరికీ లేదు ఇది కేవలం ప్రభుత్వ పెద్దల పనితనమేనని గత కొన్ని కొంతకాలంగా భాజాపాపై కక్ష సాధింపు చర్యలలో ఫలితమేనని తెలుస్తుంది, శాంతియుత వాతావరణాన్ని భగ్నం చేసి ఇలాంటి అరాచకాలు సృష్టించే కార్యక్రమాన్ని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలి. ఖమ్మం జిల్లాలో గత కొన్ని సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో పార్టీ ఎదుగుదలను, పార్టీ పోరాటం పటిమను చూసి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పెద్దలుగా ఎలగ పెడుతున్న నాయక త్వం పీఠాలు ఎక్కడ



కదులుతాయోనని భ్రాంతి చెందుతూ బిజెపి నాయకులపై జిల్లా వ్యాప్తంగా ఘర్షణలకు దిగుతూ, వారి ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని పోలీసులతో నిర్బంధాలకు గురిచేస్తూ బిజెపి నాయకులపై దాడులకు పాల్పడుతున్న సంగతి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ తెలుసునని ఇలాంటి చర్యలు మనకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



# టిడిపి 41 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తల్లాడ మార్చి 29 (విజయం న్యూస్)**

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు తల్లాడ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వర్లు రింగ్రోడ్ సెంటర్లోని స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎన్టీఆర్ ఫోటోకి పూలమాలలు వేసి స్వీట్స్ పంపిణీ చేశారు. బాటసారిలకు బిస్కెట్స్ వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు, కొమ్మినేని రాము, కొమ్మినేని నరసింహారావు, నారి కొండ శ్రీనివాసరాజు, రవి, ప్రసాద్, వెంకటేశ్వరరావు, తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కలుషిత నీరు తాగి అస్వస్థత

**ములుగు/నూగురు వెంకటాపురం/మార్చి 29(విజయం న్యూస్):**

వెంకటాపురం మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన 24 మంది కూలీలు కలుషిత నీటిని సేవించి బుధవారం తీవ్ర అస్వస్థతకు గురైనారు. ఎప్పటి లాగానే రోజువారి కూలీలు మిర్చి కోసేందుకు వెళ్లి మధ్యాహ్నం భోజన సమయంలో పక్క రైతు యాసిడ్ తో డ్రిప్ పైపులను శుభ్రం చేస్తున్న విషయం ఎరుగక ఆ నీటిని త్రాగినారు. నీటిని సేవించిన వారందరికీ వాంతులు అవడంతో గ్రామస్తులు వెంకటాపురం ప్రభుత్వ దవఖానకు ప్రధమ చికిత్స కోసం తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో ముందుగా విషమంగా ఉన్న ఇరువురిని గుర్తించి అత్యవసర చికిత్స కోసం ఏటురునాగారం దవఖానకు తరలించారు. జిల్లా అధికారుల సూచన మేరకు మిగిలిన వారిని కూడా మెరుగైన వైద్యం కోసం ఏటూరు నాగారం తరలించనున్నట్లు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు.



# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలి

**కామేపల్లి మార్చి29( విజయం న్యూస్)**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి 10 వ తరగతి పరీక్షలలో మంచి మార్కులు, గ్రేడ్ పాయింట్లతో ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ప్రదానోపాధ్యాయులు కామేశ్వర రావు, నేషనల్ గ్రీన్ కోర్ కన్వీనర్ పెసర ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ముచ్చర్ల జాస్తిపల్లి ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం, పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తమ తమ తల్లి దండ్రుల కలలను నిజం చేయాలని అన్నారు. విలువలతో కూడిన విద్యను బోధన జరపడమే కాక క్రమశిక్షణ, పట్టుదల, దైనందిన జీవితంలో ఇతరులతో ఎలా మెలగాలో అవసరమైన లైఫ్ స్కిల్స్ (జీవన నైపుణ్యాలు) నేర్పిన గురువులకు పాదాభివందనాలు చేసి తమ గురువులను సగౌరవంగా గౌరవించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాటలు పాడి, డాన్స్ చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు కామేశ్వర రావు, నేషనల్ గ్రీన్ కోర్ కన్వీనర్ పెసర ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, పద్మ, స్వర్ణలత, రవికుమార్, ఈర్యా, ప్రసాద్, రఘు కుమార్, కబీర్ దాస్, బాబూరావు, వెంకట రెడ్డి, పద్మ, సూరిబాబు, రంజాన్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్ దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే రాములు నాయక్



**సీనియర్ నాయకుడు కరణ్ సింగ్ ను పరామర్శ**

**కారేపల్లి మార్చి29 (విజయం న్యూస్):**

వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ బుధవారం అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వెంకటియా తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ కరణ్ సింగ్ ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోత్ భాస్కర్ నాయక్ దశదిన కర్మలకు హాజరై చిత్ర పటానికి పూలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శిలు పెద్దబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ మాలోత్ కిషోర్, సంత చైర్మన్ ఐలయ్య, నాయకులు అజ్మీర వీరన్న, అడపా పుల్లారావు, బత్తుల శ్రీనివాస్, శివరాత్రి అచ్చయ్య, సొసైటీ డైరెక్టర్ లు మర్శకట్ల రోశయ్య, డేగల ఉపేందర్, ఏఎంసి డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, మండల యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్య రాంకిషోర్ నాయక్, బిసి సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, మండల యూత్ ఉపాధ్యక్షుడు గుగులోత్ హారు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాణోత్ కోటి, గుగులోత్ హారు, గ్రామ శాఖలు బాణోత్ భాస్కర్ నాయక్, బాణోత్ వీరన్న చక్రం, గుగులోత్ సురేష్, ఆఖిల్ కార్యాలయం ఇంచార్జి తొగరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్‌లు పంపిణీ

**తల్లాడ మార్చి 29 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలో గోపాలపేట గ్రామంలో వికలాంగులకు ఆర్టీసీ ఇస్తున్న రాయితీపై బస్ పాసులను బుధవారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో వికలాంగులకు వందమందికి బస్సు పాసులను అందజేశారు గోపాలపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తాళ్లూరు శ్రీనివాసరావు సీనియర్ పాత్రికేయుడు తాళ్లూరి దర్గయ్య వారి తండ్రి రాములు అన్నయ్య తాళ్లూరు పుల్లయ్య జ్ఞాపకార్థం గ్రామంలో ఉన్న వికలాంగులకు బస్సు పాసులు అందజేశారు. ఈ సందర్భంగా గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలు నుండి గోపాలపేట గ్రామానికి తాళ్లూరి కుటుంబ సభ్యులు గ్రామానికి అనేక సేవలు అందించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు ఉప సర్పంచ్ చల్లగుండ్ల కృష్ణయ్య గ్రామ పెద్దలు కూచిపూడి వెంకటయ్య కూచిపూడి గోపాలరావు అంగన్వాడి టీచర్ సావిత్రి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం భూక్య పర్మ పంచాయతీ సెక్రెటరీ పవన్ కుమార్ టీచర్ ఎస్ కే నజీమా వికలాంగులు కోన కృష్ణయ్య తుళ్లూరు వెంకటయ్య సంబంధిత గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# ఎల్టిఆర్ చట్టం అమలు చేయాలి

**ములుగు/నూగురు వెంకటాపురం/మార్చి 29 (విజయం న్యూస్):**

వలస గిరిజనేతరులు నిర్మించుకుంటున్న అక్రమ కట్టడాలకు ఎల్టిఆర్ చట్టాన్నిఅమలు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ అన్నారు. ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కంతి నేత్రనంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సతీష్ మాట్లాడారు. గ్రామపంచాయతీ, రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఏజెన్సీ ప్రాంతంలోకి గిరిజనేతరుల వలసలు



పెరిగి,అక్రమ కట్టడాలు నిర్మించుకొని వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. మండల నాయకులు తుర్స క్రిష్ణ బాబు ,తుర్స చంటి, పగిడిద్దరాజు, తాటి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో కల్యాణ శోభ

## సీతారామ కల్యాణానికి భారీగా ఏర్పాట్లు

**(భద్రాచలం-విజయం న్యూస్):**

శ్రీసీతారామలు కళ్యాణ ఉత్సవానికి భద్రగిరి కల్యాణ శోభను సంతరించుకున్నది. ఏటా శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే సీతారామచంద్రస్వామి కల్యాణానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 30, 31 తేదీల్లో రాములోరి కల్యాణం, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించనున్నారు. భద్రాచలంలో శ్రీరామనవమి నేపథ్యంలో భక్తుల కోసం పక్కాగా ఏర్పాట్లు చేశారు. దక్షణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రంలో రాములోరి కల్యాణ క్రతువులో ఆ మూడు రోజులే కీలక ఘట్టాలు. అలాంటి మధుర ఘట్టాలను తిలకించడానికి



తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 30న జరగనున్న రామయ్య కల్యాణానికి వేదికను ముస్తాబు చేసారు.వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఏటా రాములోరి కల్యాణాన్ని తిలకించేందుకు తరలి రానున్నారు. గురువారం

రాములోరి కల్యాణం నిర్వహిస్తారు. సుప్రభాత సేవ,తిరువారాధన నివేదన, శాత్తుముర్రై, మూలవరులకు అభిషేకం, అలంకారం, తరవాత మధ్యాహ్నం వరకు సర్వదర్శనం, శీఘ్ర దర్శనం, కల్పిస్తారు. 8 నుంచి 9 గంటల వరకు శ్రీస్వామివారికి ధ్రువమూర్తుల తిరుకల్యాణం చేస్తారు. ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు శ్రీసీతారామ ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి ఊరేగింపుగా కల్యాణ మంటపానికి తీసుకెళ్తారు.

10:30 నుంచి 12:30 గంటల వరకు కల్యాణ మంటపంలో సీతారాముల తిరుకల్యాణం నిర్వహిస్తారు. . మధ్యాహ్నం 12:30 నుంచి 1 గంట వరకు ఉత్సవ మూర్తులను కల్యాణ మంటపం నుంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకొస్తారు. 1 నుంచి 2 గంటల వరకు మధ్యాహ్నిక ఆరాధన, రాజభోగం, 2

నుంచి సాయంత్రం 6 గంటల వరకు సర్వదర్శనం, శీఘ్ర దర్శనం ఉంటుంది. శుక్రవారం సామ్రాజ్య పుష్కర పట్టాభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 4 నుంచి 4:30 గంటలకు తలుపులు తీస్తారు. సుప్రభావత సేవ, 4 నుంచి 6:30 గంటలకు ఆరాధన, నివేదన, శాత్తుముర్రై, 6 నుంచి 9:30 గంటల వరకు సర్వదర్శనం, 9:30 నుంచి 10:30



గంటల వరకు శ్రీసీతారామ ఉత్సవ మూర్తులకు ఆలయం నుంచి ఊరేగింపు, కల్యాణ మంటపానికి తీసుకెళ్తారు. 10:30 నుంచి 12:30 గంటల వరకు మహాపట్టాభిషేకం, మధ్యాహ్నం 12 నుంచి ఒంటిగంట వరకు ఉత్సవ మూర్తులను కల్యాణ మంటపం నుంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకొస్తారు. శుక్రవారం కల్యాణ మంటపంలో మహాపట్టాభిషేకం జరగనున్నది. జంటకు వెయ్యి రూపాయలు ప్రవేశ రుసుం నిర్ణయించారు. మిగిలిన సెక్టార్ల అన్నింటిలో ఉచిత ప్రవేశం కల్పించనున్నారు. భక్తులకు కల్యాణ మంటంలో

మంచినీరు, మజ్జిగ ఉచితంగా ఇస్తారు. యాత్రికులు గోదావరిలో స్నానాలు చేసేందుకు హద్దులు దాటి లోపలి వెళ్లరాదు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. చిన్నపిల్లల జేబులో చిరునామా, ఫోన్ నంబర్లు చిట్టీలను ఉంచాలని పోలీసులు సూచించారు. తప్పిపోయిన పిల్లల విచారణ లేక పోలీస్,

సమాచార కేంద్రాలు, చిన్నారుల కేర్ సెంటర్లలో అప్పగిం చాలన్నారు. గతంతో పోలిస్తే భద్రాచలం రూపురేఖలు మారిపోయాయి. ఈ సారి కల్యాణానికి భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా మిథిలా ప్రాంగణానికి చేరుకునేలా సమాచార శాఖ రూట్‌మ్యాప్‌ను అందుబాటు లోకి తీసుకొచ్చింది. పార్కింగ్ స్థలాలను గుర్తించేలా ఏర్పాట్లు చేసింది. తలంబ్రాలు, ప్రసాద కౌంటర్లు సిద్ధం చేసింది. బస్సులు, రైళ్ల వివరాలను విడుదల చేసింది.